RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER








ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 267 పేజీలు : 6 వెల: రూ : 2 బుధవారం, 14 - ఫిబ్రవరి 2024


# మేడిగడ్డ ప్రాజెక్టుపై జ్యుడిషియల్ విచారణ.



నల్లగొండ వేదికగా కృష్ణాజలాలపై బీఆర్ఎస్ అధినేత ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. ఇక తగ్గేదే లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. అటు సీఎం రేవంత్‌రెడ్డి సైతం మేడిగడ్డ వేదికగా.. బీఆర్ఎస్‌పై సమరనాదం వినిపించారు. అన్ని పాపాలకు కేసీఆరే కారణమని ఆరోపించారు. అవినీతిపై చర్చ జరగకూడదనే అసెంబ్లీకి రాకుండా నల్గొండకు వెళ్లారని ఫైర్ అయ్యారు. ఇలా కె ఆర్ ఏం బీ కి ప్రాజెక్టుల అప్పగింతపై నిన్న చర్చ.. రచ్చ జరిగితే.. ఇవాళ తెలంగాణ అసెంబ్లీలో మేడిగడ్డ ఇష్యూపై మాటల యుద్ధం కొనసాగింది. మేడిగడ్డలో భారీ అవినీతి జరిగిందని.. డిజైన్‌లోనే అనేక లోపాలున్నాయని ఆరోపించారు మంత్రి శ్రీధర్‌బాబు. ప్రాజెక్టుల ద్వారా వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైందని..కానీ భూములు ఇచ్చిన రైతులకు మాత్రం న్యాయం జరగలేదన్నారు. దేవాలయాలు ఎంత పవిత్రమైనవో.. రైతులకు ప్రాజెక్టులూ అంతేనన్నారు..సీఎం రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల రీడిజైన్ అనే బ్రహ్మపదార్థాన్ని కనిపెట్టారని సెటైర్లు వేశారు. 38 వేల 500 కోట్ల అంచనాతో ప్రారంభించిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును 1 లక్షా 47 వేల కోట్లకు పెంచారని ఆరోపించారు. అంచనాలు ఎలా పెంచారు? రీడిజైనింగ్ ఎలా చేశారు? సాంకేతికపరమైన అంశాలు ఏమున్నాయి? నిపుణులు ఇచ్చిన డీపీఆర్ ఎక్కడ? అనే ప్రశ్నలు ఇప్పటికీ ప్రశ్నల్లాగే మిగిలాయన్నారు.నల్గొండ సభకు ఎలా వెళ్లారు..? నల్గొండ దగ్గర ఉందా..? శాసన సభ దగ్గరుందా..? దోపిడీ వల్ల మేడిగడ్డ బలైంది.. అన్నారం సిందిల్ల సున్నం అయ్యాయంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. స్వార్థం వీడి.. ప్రతిపక్ష నాయకుడు హోదాను గౌరవంగా నిర్వర్తించండంటూ సూచించారు. హరీష్ రావు లాంటి వారికి ఆ పార్టీలో విలువలేదు.. అందుకే అసెంబ్లీకి కెసిఆర్ రావాలని కోరామన్నారు. మమ్మల్ని బెదిరించి బతకాలని చూస్తున్నారు.. కాళేశ్వరంలో జరిగిన అవినీతిలో మీకు భాగస్వామ్యం లేకపోతే ఎందుకు మొఖం చాటేస్తున్నారన్నారు. అసెంబ్లీకి వచ్చి కె ఆర్ ఏం బీ పై మీ అనుభవాన్ని తెలపాలంటూ సూచించారు. రేపు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుందని కొత్త డ్రామాలు మొదలు పెట్టారంటూ విమర్శించారు. మేడిగడ్డ సందర్శనకు చీకటి మిత్రులు బీజేపీ %ఎశ్రీఖ% లు కూడా ఎవరు రాలేదన్నారు. బీజేపీ %ఎశ్రీఖ%లు వస్తారు అనుకున్నాం.. ఇద్దరి నైజం ఒక్కటేన్నారు. బీజేపీ కెసిఆర్ అవినీతిని నిలదీస్తారా..? కాపాడుతారా..? అంటూ ప్రశ్నించారు. మేడిగడ్డ ప్రాజెక్టుపై జ్యుడిషియల్ విచారణకు నిర్ణయించామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ %ఎఎఱ% విచారణకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. కెసిఆర్ ను కాపాడే ప్రయ-ంత్నం చేస్తుందన్నారు. ఈ రోజు వరంగల్ కు వచ్చిన కిషన్ రెడ్డి మేడిగడ్డ కు ఎందుకు రాలేదంటూ ప్రశ్నించారు.

# కనీస మద్దతు ధరకు చట్టబద్ధత : రాహుల్ గాంధీ హామీ



డిమాండ్ల సాధనకు రైతులు ఛలో ఢిల్లీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ గెలుపొంది పాలనా పగ్గాలు చేపడితే రైతులందరికీ తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కల్పిస్తూ చట్టపరమైన భద్రత కల్పిస్తామని రాహుల్ భరోసా ఇచ్చారు. స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించారు.ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించడం చారిత్రక నిర్ణయమని 15 కోట్ల మంది రైతుల జీవితాలను ఇది మార్చేస్తుందని, వారి సౌభాగ్యానికి దారితీస్తుందని రాహుల్ పేర్కొన్నారు. న్యాయం చేసే దిశగా ఇది కాంగ్రెస్ తొలి గ్యారంటీ అని ఆయన వివరించారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాహుల్ ఈ హామీ ఇచ్చారు.కాగా, పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతులు చేపట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం ఉద్రిక్తతలకు దారి తీసింది. 'ఛలో ఢిల్లీ' కార్యక్రమంలో భాగంగా పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు బార్డర్‌కు రైతులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ముందుగా పోలీసులు వచ్చినవాళ్లను వచ్చినట్టే అరెస్ట్ చేసి స్టేషన్‌లకు తరలించారు.కానీ, కాసేపటికే రైతుల సంఖ్య పెద్ద ఎత్తున పెరగడంతో అరెస్టులు సాధ్యం కాలేదు. వారిని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దాంతో ఆందోళనకారులు తలోదిక్కు పరుగులు తీశారు. అక్కడి పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది.

# వైఎస్ జగన్ ప్రభుత్వానికి షర్మిల తొమ్మిది ప్రశ్నలతో సవాల్



అమరావతి, వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వంపై తొమ్మిది ప్రశ్నలు సంధించారు. డీఎస్సీ అభ్యర్థులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం విడుదల చేసింది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ అని ఆరోపించారు. గతంలో తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 52 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తే జగన్ ప్రభుత్వం 6 వేల పోస్టులతో వేసిందని విమర్శించారు.ఐదేళ్లు నోటిఫికేషన్ఇవ్వకుండా కాలయాపన ఎందుకు చేశారని, ఎన్నికలకు నెలన్నర ముందు పోస్టుల భర్తీ చేయడం వెనుక మర్మమేమిటో తెలుపాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ, టెట్ కలిపి నోటిఫికేషన్ ఇస్తే అభ్యర్థులు దేనికి సన్నద్ధం కావాలని, నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లో పరీక్షలు పెట్టడం దేశంలో ఎక్కడైనా ఉందా అంటూ ప్రశ్నించారు. మానసిక ఒత్తిడికి గురిచేసి నిరుద్యోగులను పొట్టన పెట్టుకోవాలని కుట్ర చేస్తున్నారా ? ఇది కక్ష సాధింపు చర్య కాదా? అని ప్రశ్నించారు.

# మోదీ ప్రభుత్వం గుడ్ న్యూస్..

## ◆ నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్..



కాలుష్యాన్ని తగ్గించడానికి, సహజ వనరుల క్షీణతను నివారించడానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంపై దృష్టిసారించింది. దీని కింద.. ఇప్పటికే సోలార్ రూఫ్‌టాప్ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇందులో భాగంగా వినియోగదారుల ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్లేట్లను అమర్చనున్నారు. దీనిద్వారా వారు సౌర విద్యుత్తును వినియోగించుకోవడంతోపాటు.. కరెంటు బిల్లులు భారం కూడా తగ్గుతుంది. అయితే, సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించడం కోసం కేంద్ర ప్రభుత్వం.. 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకానికి శ్రీకారం చుట్టినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ స్కీమ్‌తో దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ వెల్లడించారు. ఇందుకోసం %జూఎంబతీఖ్రస్త్రష్ఠుతీ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయితే, సోలార్ రూఫ్‌టాప్ పథకం కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి.. ఏ విధంగా దానిని పూర్తిచేయాలి అనే వివరాలను ఇప్పుడు తెలుసుకోండి.వెబ్‌సైట్లో పొందుపర్చిన వివరాల ప్రకారం.. రూఫ్‌టాప్ సోలార్ కోసం ఇలా అప్లై చేసుకోవాలి..? ముందుగా ఈ ( %జూఎంబతీఖ్రస్త్రష్ఠుతీ.స్త్రశీజ.ఱఅ%) పోర్టల్‌లో పేరును రిజిస్టర్ చేసుకోవాలి. ఇందుకోసం మీ రాష్ట్రం, విద్యుత్ సరఫరా చేసే కంపెనీ వివరాలను ఎంచుకోవాలి. మీ విద్యుత్ కనెక్షన్ కన్జ్యూమర్ నంబరు, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీని ఎంటర్ చేయాలి. పోర్టల్‌లో ఉన్న నియమ నిబంధలను అనుగుణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి.ఆ తర్వాత కన్జ్యూమర్ నంబర్, మొబైల్ నంబర్ తో వెబ్సైట్లో లాగిన్ అవ్వాలి.. అక్కడ రూఫ్‌టాప్ సోలార్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. అనంతరం దరఖాస్తు పూర్తి చేసి డిస్కమ్ నుంచి అనుమతులు వచ్చేవరకు వేచి చూడాల్సి ఉంటుంది. అనుమతి వచ్చిన తర్వాత మీ డిస్కమ్‌లోని నమోదిత విక్రేతల నుంచి సోలార్ ప్లాంట్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి.ఇన్‌స్టాలేషన్ పూర్తయిన తర్వాత, ఆ ప్లాంట్ వివరాలను పోర్టల్‌లో సమర్పించి నెట్ మీటర్ కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి. నెట్ మీటర్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత డిస్కమ్ అధికారులు తనిఖీలు చేస్తారు. అనంతరం పోర్టల్ నుంచి కమిషనింగ్ సర్టిఫికేట్ జారీ చేస్తారు.ఈ రిపోర్ట్ పొందిన తర్వాత మీ బ్యాంకు ఖాతా వివరాలతో పాటు క్యాన్సిల్డ్ చెక్‌ను ఆన్లైన్ పోర్టల్‌లో సబ్మిట్ చేయాలి. 30 రోజుల్లోగా మీ ఖాతాలో సబ్సిడీ జమ అవుతుంది. మరిన్ని వివరాల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలి.

# ఉప్పల్ లో సీఎం రేవంత్ రెడ్డికి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం



ఉప్పల్, ఫిబ్రవరి 13 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ లో సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మంగళవారం కాళేశ్వరం టూర్ కు ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి బయలు దేరారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ఘన స్వాగతం పలికారు. స్వాగత కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు అభిమానులు మహిళా నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బస్సులో వెళుతున్న రేవంత్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు.




# నల్గొండ సభకు తరలి వెళ్లిన చిలుకా నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ శ్రేణులు





-కార్పొరేటర్ బన్నాల ఆధ్వర్యంలో

చిలుకా నగర్, ఫిబ్రవరి 13 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం చలో నల్గొండ బహిరంగ సభకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగరావు ల ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్య నాయకులు, పెద్ద ఎత్తున చిల్కానగర్ డివిజన్ నుండి బయలుదేరడం జరిగింది. చిల్కానగర్ డివిజన్ నుండి బస్సులో బయలుదేరిన నాయకులు ఉప్పల్ బాగాయత్ లో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో నాయకులతో కలిసి ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నల్గొండ సభకు బయలుదేరారు.

# రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



హబ్సిగూడ, ఫిబ్రవరి 13 ( వాస్తవ తెలంగాణ ):హబ్సిగూడ డివిజన్ పరిధిలోని మధుర నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం హబ్సిగూడ కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే రోడ్డు నిర్మాణ పనుల కన్నా ముందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాలనీ సంక్షేమ సంఘం వారు సూచించే సూచనలను పరిగణంలోకి తీసుకోవాలని ఆమె అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, ఓగిరాల మూర్తి కాలనీవాసులు



# జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిహెచ్ఎంసి మహిళా సిబ్బందికి చీరల పంపిణీ



## -పాల్గొన్న ఈటెల, ప్రభాకర్, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్ బండారు శ్రీవాణి వెంకటరావు

రామంతపూర్, ఫిబ్రవరి 13 ( వాస్తవ తెలంగాణ ):మహిళా స్వతంత్ర సమరయోధురాలు భారతదేశపు మొదటి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు జయంతి , జాతీయ మహిళా దినోత్సవం బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి మహిళా కార్మికులను ప్రోత్సహిస్తూ సుధాకర్ గాందే ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హుజురాబాద్ మాజీ శాసనసభ్యులు ఈటల రాజేందర్ , ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతపూర్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకటరావు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మహిళా సిబ్బందికి చీరలు కానుకగా అందజేసి భోజన కార్యక్రమాలు చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిహెచ్ఎంసి కార్మికులు పాల్గొన్నారు.



# చలో నల్గొండ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ శ్రేణులు





ఉప్పల్, ఫిబ్రవరి 13 ( వాస్తవ తెలంగాణ ):తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ మంగళవారం నల్లగొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీగా బిఆర్ఎస్ శ్రేణులు ఉప్పల్ భగాయత్ నుండి బయలుదేరిన ర్యాలీని ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి , తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి లు జండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మహిళా నాయకురాలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు

# బడ్జెట్ లో మెట్ట ప్రాంతం త్రాగునీటి ప్రాజెక్టు నిర్మాణం కి నిధులు పెంచండి.

**జడ్పీ బడ్జెట్ సమావేశంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ డిమాండ్**



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : నెల్లూరు జిల్లాలో ఉదయగిరి నియోజకవర్గం లాంటి డెల్టా ప్రాంతంలో సాగునీరు కాకపోయినా త్రాగునీటి కి శాస్వత ప్రాతిపదికన, తక్షణ ఉపశమనం చర్యలు తీసుకోవాలని వాటికి సంబంధించిన నిధులు పెంచి కేటాయించ వలసిందిగా మంగళవారం ఉదయం నెల్లూరు జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ అధ్యక్షత జరిగిన 2024-25 బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న నెల్లూరు జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. మిగులు బడ్జెట్ ప్రతిపాదించిన జడ్పీ చైర్మన్ కు అభినందనలు తెలుపుతూ ఉదయగిరి లాంటి మెట్ట ప్రాంతానికి సాగునీరు కాకపోయినా, కనీసం త్రాగునీటి అవసరాలకు తాత్కాలికంగా అత్యవసర గా నీటి ఎద్దడి నివారణకు బడ్జెట్ లో కేటాయించిన 12శాతం 62,42,127 కేటాయింపులు సరిపోవని , నిధులు పెంచి తాత్కాలిక చర్యలు తో పాటు శాస్వత ప్రాతిపదికన మంచినీటి సరఫరా ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ప్రాజెక్టు బడ్జెట్ లో కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు.మైనారిటీ వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కనీసం ప్రస్థావన లేకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం 3 శాతం కేటాయింపులు పై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గంలో వికలాంగుల కు ట్రై సైకిళ్లు,ట్రై స్కూటీ లు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని సంభందించిన అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఆనం అరుణమ్మ అధ్యక్షత జరిగిన సర్వసభ్య సమావేశాల్లో 89709000 మిగులు బడ్జెట్ ను సమావేశం ఆమోదించింది.

# మన చుట్టూ ఉండే పరిసరాలను అన్వయిస్తూ కృత్యాధార బోధన చేయాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉ దయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దుర్గం పల్లి పాఠశాలను తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలు నైపుణ్యాలు, మధ్యాహ్నం భోజనము, మనబడి నాడు నేడు పనులను పరిశీలిస్తూ విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నవని ఉపాధ్యాయులను అభినందిస్తూ విద్యార్థులకు మన చుట్టూ ఉండే పరిసరాలను అన్వయిస్తూ కృత్యాధార బోధన చేయడం మరియు పజిల్స్ ద్వారా గణిత బోధన చేసిన యెడల విద్యార్థులలో సృజనాత్మక విలువలు స్థాయి మరియు నైపుణ్యాలు మెరుగుపడతాయని ఉపాధ్యాయులకు తెలియజేశారు . మధ్యాహ్నం భోజనమును ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలసి రుచి చూస్తూ భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడగగా వారు బాగుందని ఆనందంతో చెప్పడంతో సంతృప్తి చెంది మధ్యాహ్న భోజన నిర్వాహకులను అభినందిస్తూ ప్రతిరోజు మధ్యాహ్న భోజనం రుచికరముగా మెనూ ప్రకారం చేయాలని తెలియజేశారు.. తదుపరి పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు జాఫర్ అహ్మద్, వెంకట రెడ్డి

# ఈ నెల చివరి వారంలో నూతన గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలో నెల్లూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ దొంతు శారద ఉదయగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని కలవడం జరిగింది. ఉదయగిరి నియోజకవర్గంలోనే ఉదయగిరి మండలం కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనం ను ప్రారంభించుట గురించి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తో చర్చించడం జరిగింది ఈనెల చివరివారంలో ప్రారంభించడం జరుగుతుందని రాజగోపాల్ రెడ్డి చెప్పారు కార్యక్రమంలో కాంట్రాక్టర్ కల్లూరు కృష్ణారెడ్డి మరియు అధికారులు కలవడం

# రేపు ఇందిరా నగర్ కాలనీలో రచ్చబండ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉ దయగిరి లోని ఇందిరానగర్ కాలనీలో రేపు రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మేకపాటి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది ఉదయం 7 గంటలకు జరిగే కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరవుతారు అన్నారు అనంతరం ప్రజల సమస్యలు తెలుసుకొని తీర్చుట కొరకు రచ్చబండ




కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు

# మేకపాటి విజయ సంకల్ప యాత్ర షెడ్యూల్ ఖరారు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉ దయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయసంకల్పయాత్ర షెడ్యూల్ ఖరార్ అయినట్లు కార్యాలయం ఒక ప్రకటన తెలిపింది 13 సీతారాంపురం మండలం అయ్యవారిపల్లి సింగారెడ్డిపల్లి 14న బాలాయపల్లి పబ్బులేటిపల్లి 15న గుడి నర్వ అప్పసముద్రం 16న గన్నేపల్లి బండగానిపల్లి 17న కలిగిరి సచివాలయం బిట్టు టు లక్ష్మీపురం గ్రామాలలో మధ్యాహ్నం మూడు గంటల నుండి యాత్ర కొనసాగిస్తున్నారు చెప్పారు




# సొంత గడ్డ లో బుల్లెట్ బండి పై విక్రమ్ రెడ్డి

**బస్ షెల్టర్ తో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయీభవయాత్రకు ఘన స్వాగతం పలికిన మర్రిపాడు ప్రజలు**



మర్రిపాడు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :సంక్షేమం... అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రంలో ప్రజలందరి కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకునేందుకు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్క లబ్దిదారుడు స్టార్ క్యాంపెయినర్లుగా మారి జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ శా-ససనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవయాత్ర మంగళవారం మండల కేంద్రమైన మర్రిపాడులో నిర్వహించారు. విజయీభవయాత్రలో భాగంగా మర్రిపాడుకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి మర్రిపాడు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ స్థాయిలో బైక్ ర్యాలీగా మర్రిపాడు మండల కేంద్రానికి ఎమ్మెల్యేను తీసుకొచ్చిన నాయకులు అక్కడి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సాగిన ఎమ్మెల్యే మేకపాటి విజయీభవ యాత్ర మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. మర్రిపాడులో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రూ.35లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.20.80 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రం, రూ.17.67కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న విలేజ్ హెల్త్ క్లినిక్ తో నిర్మించిన మిల్కింగ్ చిల్లింగ్ సెంటర్ నిర్మాణాలు పూర్తి కావడంతో ప్రారంభోత్సవాలు నిర్వహించారు. విజయీభవయాత్రలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో జనం గుండెల్లో జగనన్న గూడు కట్టుకున్నారని, ఆయన్ను ఎదుర్కొనేందుకు



రాష్ట్రంలోనే అన్ని పార్టీలు జతకట్టాయని, కుట్రలు, కుతంత్రాలు, ప్రజలను మోసం చేసేందుకు సిద్దమయ్యారని, అలాంటి వారి మాటలను నమ్మవద్దని అన్నారు. జగనన్న బలం... ధైర్యం నమ్మకం ప్రజలేనని, దేవుడి దీవెనలు, ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు జగనన్న దారిదాపుల్లోకి ఆ పార్టీలు రాలేవని, 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ జెండాను రెపరెపలాడించేందుకు ప్రజలు సిద్దంగా ఉ న్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం జగనన్న 124 సార్లు బటన్ నొక్కారని, జగన్నన కోసం వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని ప్రజలను కోరుతున్నామని అన్నారు. రేపు జరిగే ఎన్నికల్లో కుట్రలు, కుతంత్రాలతో ప్రతిపక్షాలు ప్రజలను మోసం చేసేందుకు వస్తారని, ఇచ్చిన మాటకు కట్టుబడి, చెప్పినవన్నీ చేసి చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మనమంతా అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మర్రిపాడు పంచాయతీకి ఇప్పటి వరకు గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40లక్షలు అభివృద్ది పనుల కింద అందచేసినట్లు వివరించారు. నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా రూ.15.68కోట్లను



అందచేశారని, వీటిలో నేరుగా లబ్దిదారుల ఖాతాకు రూ.11.27 కోట్లు, నాన్ డిబిటి ద్వారా రూ.4.38 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు.మర్రిపాడుకు వైఎస్సార్ జలకళ పథకం ద్వారా ఇప్పటి వరకు 26 బోర్లకు రూ.10లక్షలు అందచేయడం జరిగిందని, ఎన్ఆర్జీయస్ ద్వారా రూ.1.28 కోట్లు అందచేయడం జరిగిందని, ఎంపీ నిధుల కింద రూ.5 లక్షలతో అభివృద్ది పనులు నిర్వహించినట్లు తెలిపారు. జగనన్న లే అవుట్ల ద్వారా 49 మంది, స్వంత స్థలం కలిగిన వారికి 8 మంది లబ్ది చేకూరినట్లు వివరించారు. విద్యాభివృద్ధి కోసం జగనన్న 25 మంది వ్యిద్యార్థులకు ట్యాబ్ లు అందచేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు మర్రిపాడులో అందచేసిన సంక్షేమ పథకాల డిస్ ప్లే ఫ్లెక్స్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి భవిష్యత్తులో మర్రిపాడు ప్రజలు కోరిన అభివృద్ధి పనుల గురించి ఫ్లెక్స్ ను ఏర్పాటు చేసి రానున్న ప్రభుత్వంలో వీటిని తప్పక పూర్తి చేస్తామని ప్రజలకు హామి ఇచ్చారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం, ఎన్ఆర్జీయస్ ద్వారా మంజూరు అయిన రూ.70లక్షల అభివృద్ది పనులకు శంఖుస్థాపన కార్యక్రమాను నిర్వహించారు.

# వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:ప్రభుత్వం అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని శివ కల్పన పేర్కొన్నారు ఉ దయగిరి మండలం కొండాయపాలెం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండు మంగళవారం నిర్వహించారు ప్రజల ప్రయోజనం కోసం వైద్య సేవలను ప్రజల ముంగిటకు ప్రభుత్వం తేవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపీడీవో డి ఈశ్వరమ్మ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గానుపెంట ఓబుల్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చలో నల్గొండ సభకు కదిలినా నాగారం బిఆర్ఎస్ పార్టీ దళం.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ నుండీ కెసిఆర్ అధ్యక్షతన నల్లగొండ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ జరగనున్న సందర్భంగా మేడ్చల్ మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు నాగారం మున్సిపాలిటి రాంపల్లి చౌరస్తా నుంచి నాగారం బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం బస్సు లో అధిక సంఖ్యలో బయల్దేరారు. ఈ కార్యక్రమమంలో చైర్మన్ చెంద్రారెడ్డి వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు తెల్ల శ్రీధర్, కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్,కౌన్సిలర్స్, కో ఆప్షన్ నెంబర్స్, పార్టీ సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు బయ-ల్దేరారు.

# కాంగ్రెస్ 200, యూనిట్ల ఉచిత విద్యుత్ ను ప్రజలు ఉపయోగించుకోవాలి.

## కౌన్సిలర్ పంగా హరిబాబు.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో ఓల్డ్ విల్లేజ్ నందు పోచమ్మ గుడి వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గురుంచి అందుకు సంబంధించి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, 6గ్యారెంటిల ధరఖాస్తు రశీదు, కరెంట్ మీటరు బిల్లు రశీదు నూ అధికారులూ లబ్ధి దారుల నుండీ తీసుకొని ఉచిత విద్యుత్ పొందాలని నాగారం కౌన్సిలర్ పంగా హరిబాబు అధికారులతో కలిసి లబ్ధి దారులకు సలహాలు సూచనలు ఇస్తూ,సహకరించి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# సంగారెడ్డి ఎయిడ్స్ రైత సమాజాన్ని నిర్మాణానికి కృషి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :సంగారెడ్డి జిల్లా ను ఏశ్రయిత సమాజాన్ని నిర్మాణానికి కృషి చేద్దామని జిల్లా ప్రాజెక్టు అధికారి కే డానియల్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం పాత్రలో సంగారెడ్డి లోని తారా డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం వీధి పోటీలను నిర్ణయించారు. విద్యార్థులు చదువుతోపాటు ఇతర అవగాహనలు కూడా తెలుసుకొని ఉండాలని డానియల్ తెలిపారు. విద్యార్థులకు తల్లిదండ్రులు కూడా మంచి మార్గాన్ని సూచించి మంచిగా చదువుకొని పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉండాలని తల్లిదండ్రుల సూచన కూడా ముఖ్య కారణం అని ఆయన తెలిపారు.



# నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలి, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలి



**భారతదేశ రాజ్యాంగాన్ని , ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం**

ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ %జ×ుఖ% జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలన నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయకూడదని ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదం కోసం ఈరోజు స్థానిక %ఎఉబ% ఆఫీస్ దగ్గర (వాల్ పోస్టర్) గోడపత్రికను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలన విపరీతంగా నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతున్నాయి సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారు. దేశంలో కార్మికులు రైతులు కూలీలు పనిచేయడం వల్ల సృష్టించే సంపద కొద్ది మంది పెట్టుబడుదారులకు దానోహం అవుతుంది అన్నారు బడా పెట్టుబడుదారులకు లక్ష కోట్ల రూపాయల లో రాయితీలు ఇస్తుందన్నారు 10 సంవత్సరాల కాలంలో 19.50 లక్షల కోట్ల రూపాయలను పారు బకాయిలను మాఫీ చేసిందన్నారు . మరొకవైపు దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి అప్ప చెబుతుంది దేశభక్తి పేరుతో దేశ సంపద మె-ుత్తము కార్పోరేట్ సంస్థలకు అప్పచెప్పడం దుర్మార్గమన్నారు కార్మిక హక్కులను కాలరాస్తూ పెట్టుబడుదాలకు అనుకూలంగా చట్టాలను తయారుచేస్తుంది. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి భూషణం వ్యవసా-య కార్మిక సంఘం సంఘం మండల కార్యదర్శి %ఎశీంశీఎ% , ప్రైవేట్ బస్సు డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ ప్రైవేట్ బస్సు డ్రైవర్ యూనియన్ నాయకులు %ఎం% మై బలి, శేఖర్, నర్సింలు గౌడ్ బి రాజు, శ్రీనివాస్, జగన్ రాజిరెడ్డి పాపయ్య తదితరులు పాల్గొన్నారు

# రాజేష్ శ్యామల మహా యాగంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి లోని శ్రీ దత్తగిరి ఆశ్రమంలో జరిగిన శ్రీ రాజశ్యామల మహాయాగంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. మంగళవారం జరిగిన శ్రీ రాజశ్యామల మహాయాగంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహను శ్రీ సిద్దేశ్వర నందగిరి మహ-ారాజ్ అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి వేదాస్ ఆశీర్వాదనాలు చేశారు. సిద్దేశ్వర నందగిరి మహారాజ్ మాట్లాడుతూ మహా యాగంలో పాల్గొన్న వారికి అమ్మవారి ఆశీర్వాదాలు తప్పకుండా కలుగుతాయని సిద్దేశ్వర రామనందగిరి మారాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడపతి వీరేశం తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా గిరిజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. సంగారెడ్డి రూరల్ సీఐ అశోక్ కుమార్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తం దానము ఇవ్వడం అనేది ఇంకొక మనిషి ప్రాణాలు కాపాడడమే కాకుండా మనుషులకు సేవ చేయడం కూడా అదృష్టమని తెలిపారు. సేవాలాల్ గారి మార్గంలో గిరిజనులందరూ నడుచుకోవడం అభినందనీయమని ఆయన తెలిపారు. సేవాలాల్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్, నాయకులు రామచందర్, రాజేందర్, పుల్ సింగ్ ప్రకాష్ మోహన్ సింగ్, రవి పాల్గొన్నారు.



# కుంగ్ ఫు ఇంటర్నేషనల్

## ఛాంపియన్షిప్ సాధించిన ప్రతిభ హై స్కూల్



జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:జిన్నారం కేంద్రానికి చెందిన ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు కుంగ్ ఫు ఇంటర్నేషనల్ చంపియన్షిప్ సాధించారు. ఈ మేరకు రాజధాని నగరమైన హైదరాబాద్లో ఎల్బీనగర్ లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన థర్డ్ ఇంటర్నేషనల్ కుంగ్ ఫు పోటీల్లో ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు లోహిత్ కుమార్ ,లాస్య, అక్షయ, ప్రశాంత్ లు వివిధ విభాగాల్లో మార్షల్ ఆర్ట్స్ కు సంబంధించిన కళా నైపుణ్యాలతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్ సాధించారని ప్రిన్సిపల్ సారా శ్రీనివాస్ తెలిపారు. మాస్టర్ బెస్త నరేష్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన నిర్వహించి డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో విజేతలుగా నిలిచి గ్రాండ్ మాస్టర్ డి కంటేశ్వర్, నరేష్ చేతుల మీదుగా విజేతలుగా నిలిచిన ప్రతిభ విద్యానికేతన్ విద్యార్థులు ఛాంపియన్షిప్ ను, మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందుకున్నారు. ఇంటర్నేషనల్ లెవెల్ లో మార్షల్ ఆర్ట్స్ కుంగ్ ఫు పోటీల్లో విజేతలు గాని ఇచ్చిన లాస్య లోహిత్ అక్షయ ప్రశాంత్ లను ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సారా శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడం ఆనందంగా ఉందంటూ అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు.

# వైభవంగా రేణుక మాతా అభిషేకం

కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్:అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ విజయవెంకట్ గౌడ్ దంపతుల కుమారుడు సంతోష్ కుమార్ గౌడ్ కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 7 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో సంతోష్ కుమార్ గౌడ్ చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో రేణుకా, సునంద, రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్, కిరణ్ గౌడ్ ,అరుణ్ గౌడ్ , సత్యనారాయణగౌడ్, ఆంజనేయులు,యాదగౌడ్ ,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# గోదావరిఖని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను ఏర్పాట్లను పరిశీలించిన సింగరేణి జియం చింతల శ్రీనివాసు



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: గోదావరినది పరివాహక ప్రాంతం నందు జరుగు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పనుల గురించి సింగరేణి సంస్థ ద్వారా భక్తుల సౌకర్యార్థం చేపట్టుచున్న పలు ఏర్పాట్లను కోసం ఆర్.జి.1 ఏరియా జియం శ్రీ చింతల శ్రీనివాసు అధికారులతో కలిసి పరిశీలించటం జరిగింది .ఈ సందర్భంగా జియం మాట్లడుతూ సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా సహకారముతో భక్తుల సౌకర్యార్థం శ్రీసమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో భక్తులకు త్రాగునీటి సౌకర్యం, అమ్మ వార్ల దర్శనానికి వెళ్ళు భక్తులకు ప్రత్యేక బ్యారికేడ్స్, విద్యుత్తు సౌకర్యం, స్నాన గట్టాలు మరియు పరిసర ఆలయ ప్రాంగణమంతయు లైటింగ్ తదితర ఏర్పాట్ల కోసం సంబందిత అధికారులతో పర్యవేక్షించారు. గోదావరి నదిలో నీరు నిండుగా ఉండటం వలన జాతర జరుగు సమయంలో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులకు కనీస అవ-సరములు కల్పించాలని తాత్కలిక మౌళిక వసతులు కల్పించి త్వరితగతిన కెటాయించిన పనులను పూర్తి చేయలని సంబధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, డిజీఎం ఏరియా వర్క్ షాప్ మదన్ మోహన్, డి.వై.ఎస్పి వసంత్ కుమార్, సీనియర్ సెక్యురిటి అధికారి వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చలో నల్లగొండ భారీ బహిరంగ సభకు బయలుదేరిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు





మేడిపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: 'ఛలో నల్లగొండ'భారీ బహిరంగ సభలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, పార్టీ శ్రేణులు కలిసి పాల్గొనడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం ఫిబ్రవరి పదహారు న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొందాం!

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (%×ఖీఖ%) ఆధ్వర్యంలో తేదీ:13-02-2 024.రోజున బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ దాసరి మొండన్న 21వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది.ఈ సభకు ముందుగా మొండన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (%×ఖీఖ%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ కృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ మొండన్న ఒక కమ్యూనిస్టు విప్లవ కార్యకర్తగా అంచలంచలంగా ఎదుగుతూ %+ాదీఖూ-×ఖీఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వివిధ హెూదాల్లో నిస్వార్థంగా పనిచేశారని అన్నారు సింగరేణిలో నిత్యం కార్మికుల సమస్యలపై బాయి దొరల జులుంపై కార్మికుల పెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్మించాడని గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేసి పోరాటాలు ఉద్యమాల వైపు మళ్ళించాడని అన్నారు. కామ్రేడ్ మొండెన్న తన జీవితకాలం ప్రజల కోసం విప్లవం కోసం కృషి చేశాడని అన్నారు. ఒకవైపు బాయి దొరల జులుం మ-రోవైపు ప్రభుత్వాల నిర్బంధం కు ఎదురు నిలిచి పోరాడిన మొండన్న లాంటి కార్మిక నాయకులను కోల్పోవడం సంస్థకు కార్మిక వర్గానికి తీవ్ర నష్టంగా భావించాలి.ఇదే క్రమంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ 10 సంవత్సరాల పరి పాలనలో అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలను,4 బొగ్గు బ్లాకులను ప్రైవేటుపరం చేశాడన్నారు.ఎన్నో ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 44 లేబర్ చట్టాలను బడా పారిశ్రామిక వేతలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కొడులను తీసుకురావడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంధులో పాల్గొని విజయవంతం చేయాలని అప్పుడే కామ్రేడ్ మొండన్నకు నిజమైన నివాళులు.మొండెన్న ఆశయాన్ని లక్ష్యాన్ని ముందుకు తీసుకపోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ వర్ధంతి సభలో ఇఫ్ట్ జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి అశోక్, జిల్లా నాయకులు ఎం దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, ఎం కొమరయ్య,కే లింగమూర్తి, కే ధర్మెందర్,ఏ చంద్రయ్య, ఈ చంద్రయ్య,ఐ సాంబయ్య, ఎస్ కే అజీముద్దీన్, అయుబ్ ఖాన్, జనగామ రాజన్న, పయ్యావుల శ్రీకాంత్, మర్రి శ్రావణ్, శ్రీనివాస్,రాజు.తదితరులు పాల్గొన్నారు.



# కిడ్నీ వ్యాధి బాధితునికి ఆర్థిక సహాయం



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:గోదావరిఖని గణేష్ నగర్ ప్రాంతానికి చెందిన అగుర్ల సతీష్ తన జన్మదిన సందర్భంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివాజీ నగర్ ప్రాంతానికి చెందిన దస్తగిరికి మంగళవారం వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో, సతీష్ తన వంతు సహాయంగా 25 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. కిడ్నీ బాధితులు ఎప్పుడు ఏ క్షణం ఏం జరుగుతుందో అని భయపడుతూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎలాంటి పోషణ లేక కిడ్నీ బాధితుల కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు అని ఆవేదన చెందారు. కిడ్నీ బాధితులకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు లభించాలని అన్నారు. అగుర్ల సతీష్ జన్మదినం సందర్భంగా సేవ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. తమ సంస్థ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాము అని డా, సురభి శ్రీధర్ తెలిపారు.

# సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగించాలి గోదావరి అంజిరెడ్డి.



సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలు ను పొడిగించాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి పట్టణంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ధర్మ చేపట్టారు. ఈ ధర్నాకు దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి వైపు మెట్రో రైలు ప్రారంభిస్తే ప్రతి విలేజ్ కి ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయని ఆయన కొనియాడారు ఈ సందర్భంగా గోదావరి అంజి రెడ్డి గారు మాట్లాడుతూ మెట్రో రైలు సంగారెడ్డి వరకు పొడిగించినట్లయితే ఇదివరకే ఊర్లన్నీ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు కలిసికట్టుగా ఉన్నాయని మెట్రో రైలు సంగారెడ్డి వరకు వేస్తే అనుకూలంగా ఉ ంటుందని ఆమె వివరించారు. వారితో పాటు జిల్లా నాయకులు పులిమామిడి రాజు తదితరులు పాల్గొన్నారు

# కాకతీయ నగర్ లో భక్తాంజనేయ స్వామి దేవాలయం పూజారి బూర్గు గణపతి ఆధ్వర్యంలో పూజలు.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,పద్మశాలి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకొని పూజలు యజ్ఞ హెూమాలు కార్యక్రమం ఈరోజు స్థానిక 46 డివిజన్ కాకతీయ నగర్ లో శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పూజారి బూర్గు గణపతి ఆధ్వర్యంలో శోభకృత్ నామ సంవత్సర మాఘ శుక్ల దరియ మంగళవారం రోజున శ్రీశ్రీశ్రీ శివ భక్తి మార్కండేయ స్వామి జయంతి పురస్కరించుకొని పూజలు యజ్ఞ యాగాలు కార్యక్రమం కాకతీయ నగర్ లో పెద్దపెల్లి జిల్లా పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం వారిచే ఘనంగా పెద్దపెల్లి జిల్లా పద్మ బ్రాహ్మణ పురోహితులు సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ పూజలు యజ్ఞ త్యాగాల కార్యక్రమంలో పాల్గొన్న పూజారి బూర్గు గణపతి అర్చకులు ఆడెపు శ్రీరామ శాస్త్రి ఆడపు లక్ష్మీనారాయణ అర్చకులు కోకిల మల్లేష్ పంతులు దూసు ఆంజనే-యులు పూజారి కుక్కల మనోజ్ కుమార్ పంతులు ఆడెపు సాయి ప్రణవ్ ముఖ్య అతిథులు వంగవీరస్వామి బండారి రాయమల్లు పరికిపాలన రామస్వామి పద్మశాలి సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యర్థ పదార్థాల శుద్ధికరణ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ గౌతమ్





మేడిపల్లి - వాస్తవ తెలంగాణ న్యూస్ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధికరణ పార్క్ ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోర్తు ఐ ఎ ఎస్, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మేయర్ నగర పరిధిలో తడి, పొడి, హానికరక చెత్తను ఇండ్ల వద్దనే వేరు చేసి సేకరించడంతో పాటు సేకరించిన చెత్తను తడి చెత్త నుండి సేంద్రీయ ఎరువును, పొడి చెత్త ను రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగించే విదానాన్ని కలెక్టర్ కు వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన బ్రికెట్, స్వీడ్జింగ్ మిషన్ల విధానం ఇతర మున్సిపాలిటీలు కూడా అనుసరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ హసీన,మేనేజర్ జ్యోతి, ఏ ఈ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:సంగారెడ్డి లోని మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం పరిశీలించారు. మెడికల్ కళాశాల తరగతి గదులను వెంటనే పూర్తిచేశాలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కాంట్రాక్ట్ పనులు వేగవంతం చేయాలని ఇన్ని రోజులు పెండింగ్ కావడానికి కారణాలు ఏంటి అని అడిగి తెలుసుకున్నారు. వెంట మెడికల్ కాలేజ్ సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ వాణి శ్రీధర్ పర్వీన్ శ్రీ ఉన్నారు.



# ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చావాన్ బదిలీ



ఆర్మూర్, ఫిబ్రవరి 13, వాస్తవ తెలంగాణ న్యూస్: ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చావాన్ బదిలీ అయ్యారు. ఆర్మూర్ మున్సిపాలిటీ నుండి సంగారెడ్డి మున్సిపాలిటీకి కమిషనర్ గా బదిలీ అయ్యారు. సుమారు ఒక సంవత్సరం కాలం పాటు ఆయన మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించారు ఆయన స్థానంలోకి మరో కొత్త కమిషనర్ గా మరిపెడ మున్సిపల్ కమిషనర్ ఏ. రాజు ను ఆర్మూర్ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు.

# టాలెంట్ టెస్ట్ విజేతలు వీరే

ఫిబ్రవరి 13 కూసుమంచి వాస్తవ తెలంగాణ: పరిశ సీతారత్నం టాలెంట్ టెస్ట్ విజేతలు వీరే. పదో తరగతి విద్యార్థులకు విద్యాశాఖ సౌజన్యంతో జిల్లా కామన్ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో పరిశ సీతారత్నం ట్రస్టు టాలెంట్ టెస్ట్ మంగళవారం కూసుమంచిలోని ఎంఈవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు హాజరైనారు. ప్రథమ స్థానంలో పాసిని శ్రీజ, ద్వితీయ స్థానంలో తంగెళ్ల మహాలక్ష్మి, మూడో స్థానంలో నిత్యశ్రీ నిలిచినట్లు ఎంఈవో, టెస్ట్ కన్వీనర్ రామాచారి, కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , టెస్ట్ కో కన్వీనర్ ఆర్ వీరస్వామి తెలిపారు. వీరు ఈనెల 18న ఖమ్మం




రిక్కాబజార్ పాఠశాలలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య, సీఆర్పీలు మైసయ్య,జాఫర్, వెంకటేశ్వర్లు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్

# మంగళవారందహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేసిన మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ సభ్యులు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజిగిరి నియోజకవర్గం,గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ కి చెందిన నరసింహ 46 సోమవారం అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న నరసింహ భార్య, కొడుకు, ఆర్థిక పరిస్థితి బాగోలేక,దహన సంస్కారాలు కూడా చేయలేను పరిస్థితిని స్థానిక యువకులు మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజుకి విషయం తెలియజేయడంతో.సదరు విషయాన్ని మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులకు తెలియజేసి,మంగళవారం 35 మంది గ్రూప్ సభ్యుల సహకారంతో, నరసింహ దహన సంస్కారాల కోసం 26000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన కొడుకు రాజేష్ కు అందించారు.నరసింహ దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం



అందించిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులను అందరిని నరసింహ బంధుమిత్రులతో పాటు,స్థానిక ప్రజలు అభినందించారు.కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, ఉ దారి సత్యనారాయణ యాదవ్,వెంకటరమణ, నరేష్ , ప్రసాద్

# ఘనంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త వాసుదేవరావు జన్మదిన వేడుకలు.

గూడూరు, వాస్తవ తెలంగాణ : గూడూరు జాతీయ రహదారి కోట క్రాస్ రోడ్డు ఏ 5 హోటల్ ను అనుకుని ఉన్న చావా గార్డెన్స్ లోని అతిథి గృహంలో ప్రముఖ పారిశ్రామికవేత్త చావా వాసుదేవరావు 80వ పుట్టినరోజు వేడుకలను ఆయన శ్రేయోభిలాషులు,అభిమానులు ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి ఆయన చేత కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. జన్మదినం సందర్భంగా పట్టణంలో భారీ ఫ్లెక్సీ లు,లాలి పాఫ్ లు ఏర్పాటు చేశారు.అనంతరం ఆరికట్ల బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో జన్మించి వ్యాపార రీత్యా గూడూరు ప్రాంతానికి వచ్చి స్థిరపడి ఉన్నత స్థాయికి ఎదిగి అనేక మందికి సహాయ కార్యక్రమాలు అందిస్తున్న వాసుదేవరావు భగవంతుడు ఆశీస్సులతో ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కన్నెగంటి మోహన్ రావు వాసుదేవరావు ను శాలువాతో కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన శ్రేయోభిలాషులు శ్రీ బాలాజీ నిమ్మ మార్కెట్ వ్యాపారస్తులు అరికట్ల మస్తాన్ నాయుడు,బెల్లంకొండ మస్తాన్ నాయుడు,



శ్రీనివాసులునాయుడు,మోహన్ రావు, కోవి గురవయ్య నాయుడు,సరుపూరు కిషోర్ నాయుడు, ఇనుకుర్తి మల్లికార్జున నాయుడు,కోవి భార్గవ్,పర్చూరు రమణయ్య గౌడ్, కే.నరేంద్ర, నిరంజన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ ప్రాంతీయ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

**ఎస్ఐ విద్యచరణ్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 13 వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం పరిధిలో ఎస్ఐ కార్యాలయంలో ఎస్ఐ విద్యచరణ్ రెడ్డి విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు.అనంతరం ఎస్ఐ విద్యచరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఖేఢ్ పట్టణ మండల ప్రజలకు గత కొన్ని రోజులుగా కొన్ని చోట్ల లో చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేస్తున్నారనే వదంతులను స్ప్రెండ్ చేస్తున్నారని...ఈ విషయాన్ని ప్రజలు నమ్మకూడదన్నారు.ఎలరైన అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక ఎస్ఐ నారాయణఖేడ్ 8712656757,7032912233 నంబర్లకు సంప్రదించాలని ఎస్ఐ



విద్యచరణ్ రెడ్డి పేర్కొన్నారు.

# జేఈఈ మెయిన్స్ 2024లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్షత్రియ జూనియర్ కళాశాల విద్యార్థులు

ఆర్మూర్ ఫిబ్రవరి 13, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ జనవరి 2024 ఫలితాలలో క్షత్రియ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినారు.

1. చౌల్ శ్రీనాథ్ తండ్రి పేరు చౌల్ విజయ్ ప్రతాప్ %చీశీ.240310049000, 93.04%,

%2. మేకల పూజిత తండ్రి పేరు ఎం మోహన్ %చీశీ.240310106592, 87.81% %సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల చైర్మన్



అల్జాపూర్ శ్రీనివాస్, సెక్రటరీ అల్జాపూర్ దేవేందర్ మరియు ట్రెజరర్ అల్జాపూర్ గంగాధర్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మరియు అధ్యాపక బృందం అభినందించారు ధన్యవాదములు.





# మార్ల మడికి హెబ్బ లగుంద రహదారికి నేడే భూమి పూజ.

**విశేషంగా ప్రజలు కదలి రండి. బుసినే విరుపాక్షి.**

ఆలూరు ఫిబ్రవరి 13 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు నియోజకవర్గం పరిధిలోని హాలగుంద మండలం నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో కర్ణాటక సరిహద్దుకు అనుకొనిఉన్న మార్ల మడికి వరకు బీటీ రోడ్డు వేటకు ఆలూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త విరుపాక్షి ఉదయం 9 గంటలకు భూమి పూజ కార్యక్రమం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కర్ణాటక సరిహద్దుకు రోడ్డు లేక అనేక ఇబ్బందులకు గురైన ప్రజలు ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా వారి విన్నపాన్ని పట్టించుకోలేదు అయితే మన జగనన్న ప్రభుత్వం హెబ్బ లగుంద మండలం పరిధిలో ఎల్లార్తి శాషవాలి షేక్షావలి దర్గా ఉండటం ఒక్క రాష్ట్రాల నుండి దర్గాకు వచ్చి వారి మొక్కులు తీర్చుకోవటంతో వారు దర్గాకు రావడానికి అనేక ఇబ్బందులకు గురయ్యేవారు భక్తాదుల సమస్యలను గుర్తించి అదేవిధంగా మార్లమడికి మీదుగా కర్ణాటక రాష్ట్రానికి వెళ్లే ప్రజలు ఈ రోడ్డు దుస్థితిని చూసి అనేకసార్లు ప్రమాదానికి గురైన కారణాలు కూడా ఉన్నాయి అయినా ఏ ప్రభుత్వము రహదారి సమస్యను పరిష్కరించలేదు ప్రస్తుతం జగనన్న ఎక్కడా రోడ్డు ఇబ్బందులు ఉండకూడదని హెూలాగుంద నుండి మార్ల మడికి వరకు 5 కిలోమీటర్ల రహదారి మంజూరు చేయడం శుభప్రదం అని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా రైతులు తమ పంట పొలాలను సాగు చేసుకుని వరి నాట్లు వేసుకునేందుకు ట్రాక్టర్లను ఉపయోగిస్తున్నారు. అయితే ట్రాక్టర్లకు ఇనుపు చక్రాలు తగిలించుకొని బీటీ రోడ్డుపై నడిపితే రోడ్డు పాడైపోతుంది గమనించవలసిన బాధ్యత రైతుల పైన ఉంది అని ఆయన అన్నారు.



ఎవరైనా ఆ విధంగా రోడ్డుపై ఎనుపు చక్రాలు తగిలించుకొని ట్రాక్టర్ నడిపితే అట్టి వారిపై పోలీసువారికి సమాచారం ఇచ్చి రోడ్డు పాడవ్వకుండగా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది అని ఆయన అన్నారు. మన రోడ్డును మనమే భద్రంగా ఉంచుకుందాం అనే నినాదంతో ప్రతి ఒక్కరు సహకరించి మార్లమడుగు ఉందా రోడ్డును కాపాడుకోవాల్సిన దిగా ప్రతి ఒక్కరిని ఆయన కోరారు. కావున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన మరొకసారి విన్నవించారు.కావున ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ,అన్ని గ్రామాల ప్రజలు సర్పంచులు,ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు,నాయకులు,కార్యకర్తలు, ప్రతి ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ కార్యకర్త పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పిడి రైస్ పట్టుకున్న సూర్యాపేట పోలీసులు

కూసుమంచి వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 13: కూసుమంచి మండలంలోని గట్టుసింగారం సమీపంలో గురుదత్త గార్డెన్ సమీపంలోని ఎస్ ఆర్ ఎస్పి కాల్వ పక్కన పిడిఎస్ రైస్ సుమారు 500 క్వింటాళ్లు భారీగా డంపు చేయడంతో పట్టుకున్న సూర్యాపేట పోలీసులు.. అక్రమ రేషన్ బియ్యం కోదాడకు చెందిన రైస్ మాఫియా డాన్ అలీకి చెందినవిగా తెలుస్తుంది. మూడు టాటా ఏసీలను స్వాధీనం చేసుకొని, 500 క్వింటాల రైసును, అయిత గాని శ్రీను ,మంగు, నరేష్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



# సుమంత్ ను హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేసిన రూరల్ పోలీసులు

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాపట్ల డిఎస్పీ వెంకటేశులు మాట్లాడుతూ ఈ కేసులో ఏ1 గా ఉన్న వినోద్ బాపట్ల టౌన్ నందు కార్ ట్రావెల్స్ నడుపుకుంటు ఉంటున్నాడు. అతని చిన్ననాటి స్నేహితుడు యాసిన్ అతను కూడా కారు డ్రైవింగ్ స్కూల్ పెట్టుకుని ఉంటున్నాడు సుమారు 1 సంవత్సరం నుండి రాహుల్ తేజ బాపట్ల టౌన్ పోలీసు స్టేషన్ క్రిమినల్ కేసుల్లో అరెస్టు కాకుండా తిరుగుతున్నాడు. వినోద్ బాపట్ల టౌన్ పోలీసులకు రాహుల్ తేజ గురించి సమాచారం ఇచ్చి పోలీసు వారికి పట్టిచారని, అప్పటి నుండి వినోద్ పైన రాహుల్ తేజ కోపంగా వున్నాడు. మరియు బాపట్లలో విజయ్ కృష్ణ సినిమా థియేటర్ మేనేజర్ ను, అలాగే ఉసిరికాయల శీను అనే లాయర్ ను కత్తితో పొడవుగా ఆ వార్తను విలేకరిగా పనిచేస్తున్న యాసిన్ న్యూస్ లో పోస్ట్ చేసినాడనే విషయాన్ని మనసులో పెట్టుకుని యాసీన్ మీద సోనూ కక్షతో ఉన్నాడు . రాహుల్ తేజ, సోను, వెంకట సుమంత్ (మృతుడు) మంచి స్నేహితులు. అయితే వారిద్దరు రెండు గ్రూపులుగా ఏర్పడి బాపట్ల టౌన్ నందు తరచుగా గొడవ చేసుకుంటూ ఉండేవాళ్లు, అదే క్రమములో ది.06.02.2024 వ తేదీన వినోద్, యాసీన్ మరియు అతని స్నేహితులు, రాహుల్ తేజ, సోనూ మరియు సుమంత్ (మృతుడు) మరియు వారి స్నేహితులు మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయములో అనుకోకుండా జి.బి.సి రోడ్డులోని బ్యాంక్



ఆఫ్ మహారాష్ట్ర వద్ద ఎదురెదురు పడి ఇద్దరు గ్రూపులవారు వాగ్వివాదం చేసుకుని, ఒకరినొకరు చంపుతాము అని బెదిరించున్నారు. అయితే అదే రోజు సాయంత్రం సుమారు 6.30 గంటలకు రాహుల్ తేజ, సోనూ, సుమంత్ మరియు అతని స్నేహితులు కలసి సూర్యాలంక రోడ్డులోని పందెంకోడి రెస్టారెంటులో ఉంది. బిర్యానీ తింటూ ఉండగా, వినోద్ మరియు యాసీన్ లు కలిసి వాళ్ళ దగ్గర బందువులను, టాక్సీ డ్రైవర్లను తీసుకుని వెళ్ళి రాహు తేజ, సోనూ, సుమంత్ (మృతుడు) ల మీద, వారి స్నేహితుల మీద కత్తులు, కర్రలతో దాడి చేయగా, రాహుల్ తేజ, సోనూ లు పారిపోగా వారి స్నేహితుడు అయిన వెంకట సుమంత్ వాళ్ళకి చిక్కగా, సుమంత్ ని అందరూ కలసి కర్రలతో కొట్టి, వినోద్ కత్తితో సుమంత్ ని పొడిచి చంపినాడు. ఈరోజు రాబడిన సమాచారం మేరకు ఏ 1 నుండి ఎ 11 లను సూర్యలంక రోడ్డు లోని చింతావారిపాలెం అడ్డరోడ్డు వద్ద అరెస్టు చేయడమైనది. మిగిలిన ఎ12 మార్పు డానియెలూ ను అరెస్టు చేయవలసి ఉన్నదని డిఎస్పీ వెంకటేశులు తెలిపారు. ఈ సమావేశంలో ట్రైని డిఎస్పీ, సీఐ, ఎస్సైలు, ఉన్నారు.

# గ్రామీణ భారత్ బంద్ కు సిపిఐఎంఎల్ సంపూర్ణ మద్దతు

కూసుమంచి వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 13 :ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బందుకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు తిరుమలాయపాలెం లో బందును జయప్రదం కోరుతూ న్యూడెమోక్రసీ మోటార్ సైకిల్ ర్యాలీ కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్డిఎ ప్రభుత్వ రైతు మరియు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం కోరుతూ ఈరోజు తిరుమలాయపాలెం మండలంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ శ్రేణులు వివిధ గ్రామాలలో మోటార్ సైకిల్ తో విస్తృతంగా ప్రచారం చేయటం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు అనంతరం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ

ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఆర్భాటంగా ప్రకటించినా, పేదలు తదితరుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 15 లక్షలు జమచేస్తున్నప్పటికీ, దశాబ్ద కాలంగా సాగుతున్న బీజేపీ ప్రభుత్వ పాలనలో ప్రజల ప్రాథమిక సమస్యలను పెద్దగా పరిష్కరించకపోగా, వాస్తవం మాత్రం అలాంటి వాగ్దానాలకు ద్రోహం చేస్తోందని అన్నారు. యాభై ఏళ్ల క్రితం కంటే నిరుద్యోగం అత్యధికంగా ఉంది. గత పదేళ్లలో “అచ్ఛే దిన్”, “మెరుస్తున్న భారతదేశం” అనే చర్చ వాస్తవ వాస్తవాల వెలుగులో క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. శ్రామిక ప్రజల నిజమైన వేతనాలు 20% పడిపోయాయి మరియు ధరల పెరుగుదల ఈ కాలంలో అపూర్వమైనదిగా ఉందన్నారు. కార్మికుల వేతనాలను తగ్గించే సాధనంగా, ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలలోని సాధారణ శ్రామిక శక్తిని తాత్కాలిక కార్మికులు అధికం చేయడంతో కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్‌పై ఉద్యోగాలు చేయడం ఆనవాయితీగా మారిందన్నారు. స్వచ్ఛంద, స్కీమ్, గిగ్ మొదలైన వాటిని పేర్కొనడం ద్వారా కార్మికులకు హోదా మరియు వేతనాలు నిరాకరించబడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు .ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో కార్పొరేట్ రంగం సేవలో ఒక విధానంగా, కాంట్రాక్టు కార్మికుల ఉపాధి వైపు డ్రైవ్ మరింత ఉధృతం చేయబడింది. నేల వేతనాన్ని ప్రవేశపెట్టడం ద్వారా వేతన నియమావళి ద్వారా %దీఖీ% ప్రభుత్వం కనీస వేతనాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తోంది మరియు కార్మికులను మరింత నిరుత్సాహానికి గురిచేస్తోందని అన్నారు. “నవరత్నాలు”, లాభదాయక యూనిట్లతో సహా అన్ని




%ూాఖ%లు ఆర్థిక మంత్రి ప్రకటించినప్పుడు బిజెపి ప్రభుత్వం తన ఉద్దేశాన్ని స్పష్టం చేసింది. కొద్దిమంది మినహా ప్రైవేటీకరించబడుతుంది.జాతీయ బ్యాంకులు కూడా ఈ విధానానికి లక్ష్యంగా మారాయి. ప్రభుత్వ ఆస్తులను మోనటైజేషన్ చేయడం అనేది ప్రైవేటీకరణకు మరో పేరు.శ్రామిక వర్గాన్ని మరింత దోచుకోవడానికి మరియు కష్టపడి సాధించుకున్న హక్కులను అణిచివేసేందుకు, దేశంలోని కార్పొరేట్ రంగానికి మరియు విదేశీ పెట్టుబడికి ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. ఉద్యోగుల %ూఖీ% కార్పొరేట్ దోపిడీకి తెరిచి ఉంది మరియు %ూూా%ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం నిరాకరించింది.%జూూ% స్థానంలో ఇప్పుడు ప్రభుత్వం ఇజ్రాయెల్‌ను పాలస్తీనా కార్మికుల స్థానంలో యుద్ధ ప్రాంతానికి తీసుకెళ్లేందుకు, నిరుద్యోగంతో ఎలాగైనా నలిగిపోయిన భారతీయ కార్మికులను రిక్రూట్ చేసుకోవడానికి అనుమతిస్తోంది. ప్రస్తుత ప్రమాదకరమైన రాజకీయ దృష్టాంతంలో, బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఒకే గొంతుకలో లేవాలి మరియు ఈ పనిలో భాగంగా ఫిబ్రవరి 16న పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అఖిల భారత రైతు కూలీ సంఘం(%ూ×ఖమీ%) జిల్లా సహాయ కార్యదర్శి పోలేపొంగు నాగయ్య జిల్లా నాయకులు పేరం వెంకటేశ్వర్లు, గొర్రెపాటి వీరస్వామి,అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా నాయకులు అమ్మోజు బ్రహ్మాచారి పి వై ఎల్ జిల్లా నాయకులు ,దారమల్ల శంకర్,షబ్బీర్, శ్రీనివాసరెడ్డి ఆడేపు నగేష్,ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028